ఘనంగా బ్రహ్మోత్సవాలు

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని భవ్యాస్ తులసీ వనం వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజాధికాలు, నామ స్మరణలతో ఆ ప్రాంగణం మార్మోగుతున్నది. భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, పార్టీ నేతలు అనీల్‌రెడ్డి, ఆనంద ప్రసాద్, రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

– మియాపూర్, మే 27

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 27 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు(కేజీ-రూపాయలు) ఈ విధంగా ఉన్నాయి. టమాట 31, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 50, కాకర కాయ 38, బీరకాయ 35, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 155, క్యారెట్ 37, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 85, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 55, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 23, సొరకాయ11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 45, ఉల్లిపొరక 75, ఉల్లిగడ్డ 26, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80 గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

జీహెచ్‌ఎంసీ సమ్మర్ క్యాంపు పొడిగింపు

- క్యాంప్‌లకు మంచి స్పందన వస్తున్నది..
- జూన్ 10 వరకు నడుపుతాం..
- స్పోర్ట్స్ ఇన్‌చార్జి వీరానంద్

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ రమ్యాగ్రౌండ్‌లో సమ్మర్ క్యాంపులో చిన్నారులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 27 : జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును జూన్ 10వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని కూకట్‌పల్లి జోన్ స్పోర్ట్స్ ఇన్‌చార్జి వీరానంద్ తెలిపారు. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలో జీహెచ్‌ఎంసీ వేసవి శిక్షణా శిబిరాలకు మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు క్రీడా ప్రాంగణాలలో మెలుకువలు నేర్చుకుంటున్నారన్నారు. కూకట్‌పల్లి జంట సర్కిళ్లలోని ఎంపిక చేసిన క్రీడా కేంద్రాల్లో రెండు వేలకు పైగా విద్యార్థులు వివిధ క్రీడల్లో నైపుణ్యాలను పొందుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల నుంచి వస్తున్న స్పందనను చూసి... వేసవి శిక్షణా తరగతులను పొడిగించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేపీహెచ్‌బీ కాలనీలో సందడిగా శిబిరాలు

కేపీహెచ్‌బీ కాలనీలోని వేసవి శిక్షణా శిబిరాల్లో సందడి నెలకొన్నది. వేసవి శిక్షణా శిబిరాల్లో బాల్ బాడ్మింటన్, బాస్కెట్‌బాల్, కరాటే, బాక్సింగ్, క్యారమ్స్, క్రికెట్, చెస్, రోలర్ స్కేటింగ్, షటిల్ బ్యాడ్మింటన్, ఫుడ్ బాల్, టెన్నిస్, కోకో, యోగా, టెన్నీకాయిట్, థ్రైకొండో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. నైపుణ్యం కలిగిన కోచ్‌ల పర్యవేక్షణలో ఎంచుకున్న క్రీడా అంశాలలో నైపుణ్యాలు, మెలకువలు, సూచలను అందిస్తున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో రమ్యా ప్లేగ్రౌండ్‌లో బాల్‌బాడ్మింటన్, వాలీబాల్, కాలనీ 7వ ఫేజ్‌లో బాస్కెట్‌బాల్, క్రికెట్, బతుకమ్మకుంట పార్కులో రోలర్ స్కేటింగ్, కేపీహెచ్‌బీ కాలనీ 3, 5, 7వ ఫేజ్‌లలోని క్రీడా ప్రాంగణాలలో షటిల్ బాడ్మింటన్, కాలనీ 7వ ఫేజ్‌లో టెన్నిస్, కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లో తైక్వాండో, కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లలో వాలీబాల్ శిక్షణా తరగతులకు మంచి స్పందన లభిస్తుంది. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు విద్యార్థులు క్రీడా ప్రాంగణాలకు చేరుకుని కోచ్‌ల వద్ద నైపుణ్యాలను నేర్చుకుంటున్నారు.

ఎస్ఐటీతో ఐటీ రంగంలో రాణించవచ్చు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐటీ వ్యవస్థాపకుడు సంతోష్

కొండాపూర్, మే 27: సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే ఆయా రంగాల్లో విజయాలను సాధించగలమని ఎస్ఐటీ (స్విచ్ 2 ఐటీ) సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు సంతోష్ ఎం.దాసరి అన్నారు. మాదాపూర్‌లోని ఆవాస హోటల్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇతర రంగాల్లో పని చేస్తున్న వారు ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో రాణించాలనుకునే వాళ్లకు అవసరమైన పలు ముఖ్యమైన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఎస్ఐటీ ద్వారా నాన్ ఐటీ రంగాల్లో విధులు నిర్వహిస్తున్న వారికి బూట్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఐటీకి సంబంధించిన పలు కోర్సులను నేర్చుకుని అందులో రాణించేందుకు మెరుగైన అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కోడింగ్‌తో సంబంధం లేకుండా బిజినెస్ ప్రాసెస్, నాలెడ్జ్ తరహాగా వినియోగించే పలు అప్లికేషన్స్ నాలెడ్జ్‌తో ఐటీలో రాణించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కీసర, మే 27: కీసర మండల కేంద్రంలో పూండ్రు రమేశ్, కీసరదాయరలో గండు సత్తమ్మలు మృతిచెందగా..సోమవారం కీసర మా జీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా వారి కుటుంబసభ్యులను కలిసి.. పరామర్శించి.. ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు రమేశ్‌ముదిరాజ్, మొరుగు దశరథ, శీలం సురేందర్, తుడుం ఆగమయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

తాగునీటి వృథాను అరికట్టండి

అల్లాపూర్, మే 27: మోతీనగర్ ప్రధాన కూడలిలో గత కొన్నేండ్లుగా తరుచూ తాగునీటి పైపులైన్ లీకేజీ కావడం వలన తాగునీరు వృథాగా రోడ్డుపై పారుతున్నది. ఈ క్రమంలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జలమండలి అధికారులు పాత పైపులైన్ మార్చి కొత్త పైపులైన్ పనులు మొదలు పెట్టారు. కాగా, పనుల్లో జాప్యం జరుగుతుండటంతో తాగునీరు రోడ్లపై ఏరులై పారుతున్నది. అసలే ఓ వైపు వేసవి కాలం కావడంతో నీటి సరఫరా సరిగా లేక కొన్ని ప్రాంతాల్లో ప్రజలు నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు తాగునీరు రోడ్లపై వృథాగా పోతుండటంతో అధికారుల పనితీరుపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పైపులైన్ పనులు త్వరిగతిన పూర్తి చేసి నీటి వృథాను అరికట్టాలని స్థానిక కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

రోడ్డుపై వృథాగా పారుతున్న తాగునీరు

సీతాదేవికి నివాళి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గౌరవ మాజీ మంత్రివర్యులు, విజయడెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందింది. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము, కేఎల్ నారాయణతో కలిసి సోమవారం ఆమె పార్థివదేహాన్ని సందర్శించి భౌతికకాయానికి పుష్పగుచ్ఛాన్ని సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. **– మాదాపూర్, మే 27**

ఘనంగా రమాబాయి వర్ధంతి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి వర్ధంతిని ఆల్ ఇండియా యువజన సంఘం అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ దళిత నాయకుడు మల్లు రమేశ్ హాజరై గూడ్స్‌షెడ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకుడు కర్క పెంటయ్య, కాడారం వినయ్‌కుమార్, కార్మిక నాయకురాలు శారదరెడ్డి, కర్క డాకయ్య తదితరులు పాల్గొన్నారు. **– మూసాపేట, మే 27**

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన నేతలు

దుండిగల్, మే 27 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాలల్లో నెలకొన్న సమస్యలతో పాటు వ్యక్తిగతమైన సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు.



వాటర్‌ప్లాంట్‌ను ఎత్తివేయాలి

కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్, మే 27 : జీడిమెట్ల డివిజన్ ఫస్ట్ అవెన్యూ కాలనీలో ఏలాంటి అనుమతులు లేకుండా నిభందనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ ద్వారా తమ కాలనీలో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని, వెంటనే దానిని తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులకు, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ, జలమండలి అధికారులకు వేర్వేరుగా వినతిపత్రాలను అందించారు. గత కొంతకాలంగా కాలనీలో ఉన్న వాటర్‌ప్లాంట్ ద్వారా అధికంగా నీటిని తోడేయడం ద్వారా భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని, ఇదిలాగే కొనసాగితే కాలనీలో నీటి కొరత ఏర్పడుతుందని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో రాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు బి.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.మధుగౌడ్, ప్రధాన కార్యదర్శి టి.నాగేశ్వర్‌రావు, సహాయ కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..: ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మే 27: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లవంటి మౌలిక సదు పాయాలు కల్పిస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని, నిధులు మంజూరైన వెంట నే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని అన్నారు. జేపీసీ వెంకన్న, బాబురావు, తిప్పారెడ్డి, రాజేశ్, సాయిప్రసాద్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి క్షత్రియ యూత్ ఫెడరేషన్ చేయూత

ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి రూ.80వేల చెక్కును అందజేస్తున్న క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, మే 27 : మేడ్చల్ ప్రాంతానికి చెందిన చిరుద్యోగి పత్తమట్ల శ్రీనివాస్ తన భార్య సత్యభార్గవికి నెలలు నిండకముందే చిన్నారికి జన్మనిచ్చింది. దీంతో చిన్నారిని కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా.. బేబి బరువు తక్కువ ఉండడం ద్వారా మెరుగైన వైద్యం కోసం 20 రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉండాల్సి వస్తుందని అక్కడి వైద్యులు సూచించారు. దీంతో బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కుత్బుల్లాపూర్ బీజేపీ కో-కన్వీనర్ పొత్తూరి శివాజీరాజు దృష్టికి వెళ్లగా బాధిత కుటుంబానికి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. క్షేత్రియయూత్ ఫెడరేషన్ ద్వారా రూ.80వేల చెక్కును బాధిత కుటుంబానికి అందించి ఆదుకున్నారు. ఈ సందర్భంగా శివాజీరాజు మాట్లాడుతూ.. క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని, పేదల వైద్యం నిమిత్తం కోసం ఎంతో మంది ఆర్థిక సాయం అందించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కేవైఎఫ్ ప్రతినిధులు నడింపల్లి సుధీర్‌వర్మ, సురేశ్‌వర్మ, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణంలో అగ్నిప్రమాదం

జగద్గిరిగుట్ట, మే 27 : అల్యూమినియం ప్రేముల దుకాణంలో అగ్ని ప్రమాదం జరగడంతో సామగ్రి దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రంగారెడ్డిన గర్ డివిజన్ గాంధీనగర్ ప్రధాన రహదారి గిరినగర్ కమాన్ ఎదురు బిల్డింగ్ మొదటి అంతస్తులో రఫిక్ అనే వ్యక్తికి అల్యూమినియం ఫ్యాబ్రికేషన్ దుకాణం ఉన్నది. డోర్లు, కిటికీలు తయారు చేసి విక్రయిస్తుంటారు. సోమవారం మధ్యాహ్నం షాప్‌లోని సామగ్రికి మంటలు అంటుకుని కాలిపోయాయి. నిర్వాహకుడు రఫిక్ స్థానికుల సాయంతో నీరు చల్లి మంటలను ఆర్పివేశారు. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్‌లైన్లకు మరమ్మతులు

విద్యుత్ కోతలకు వినియోగదారులు సహకరించాలి : ఏఈలు

కుత్బుల్లాపూర్, మే 27 : కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్‌లైన్లకు మరమ్మతులు చేయనున్నట్లు, దీంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినాయక్‌రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 11కేవీ కార్తీక వనం ఫీడర్ పరిధిలో దూలపల్లి 120 గజాల వీకర్‌సెక్షన్, 60 గజాల అయ్యప్పకాలనీ, గంగస్థాన్, కార్తీకవనం, ఫారెస్ట్ అకాడమీ, ఐజెంట్ రోడ్, 11కేవీ కొంపల్లి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు కుమ్మరిబస్తీ, మున్సిపల్ కార్యాలయం, ఆంధ్రాబస్తీ, సెంట్రల్‌పార్క్ ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

- కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ పద్మానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు పద్మానగర్ ఫేస్-2, పద్మానగర్ రింగ్‌రోడ్, తెలుగుతల్లీ విగ్రహం, బాపునగర్, బాల్‌రెడ్డినగర్, 11కేవీ ద్వారకనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ద్వారాకనగర్, డీనగర్, ప్రసూతనగర్, మాణిక్యనగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ బి.రవీందర్ తెలిపారు.
- గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ మెట్మానిగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీవెన్ ఎంక్లేవ్, ఓక్షిత్ ఎంక్లేవ్, వెనూస్ ఎంక్లేవ్, దేవభూమినగర్, ఆదర్శనగర్, మెట్మానిగూడ, పెద్దమ్మనగర్, క్రిష్ణమహా లక్ష్మినగర్, శారదకాలనీ, ఎలిజెన్స్‌అపార్ట్‌మెంట్, చిత్తారమ్మటెంపుల్ వెనకాల, సోమిరెడ్డి వెంచర్ ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు.
- కేపీహెచ్‌బీ కాలనీ : బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు, చెట్లకొమ్మల తొలిగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శంకర్ తెలిపారు. మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కూకట్‌పల్లి బాలాజీనగర్ మెయిన్‌రోడ్డు, బాలాజీనగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ హిందూ విల్లాస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.
- కొండాపూర్ : కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులతో మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. కొమ్మల తొలగింపు పనులతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జాగృతి కాలనీ, శ్రీనివాస కాలనీల్లో, మధ్యాహ్నం 2 నుంచి 3:30 గంటల వరకు ప్రశాంత్‌నగర్, కొత్తగూడ విలేజ్, 8వ పోలీసు బెటాలియన్ క్వార్టర్స్, ఆఫీస్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 3:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడ విలేజ్, ప్రశాంత్‌నగర్, కొత్తగూడ మెయిన్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.
- చందానగర్‌లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయిబాబా టెంపుల్ ఏరియా, సిటిజెన్స్ కాలనీ, శివాజీనగర్, భారత్ పెట్రోల్ బంక్ వెనకాల ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చందానగర్ హుడా కాలనీలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తారానగర్ ఏఈ సుమన్ తెలిపారు.
- శేరిలింగంపల్లి: గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో పీజీఆర్ నగర్, టెలికానగర్ ఫీడర్ల విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు గచ్చిబౌలి టెలికానగర్ కాలనీ, ఆర్‌టీటీసీ, డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు. నలగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నలగండ్ల హుడాకాలనీ, నలగండ్ల గ్రామం, ప్రదాన రహదారికి ఇరువైపుల ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు నేతాజీనగర్ కాలనీ, గుల్‌మోహర్‌పార్క్ వెనకాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.
- జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాధాకిషన్‌రెడ్డి తెలిపారు. జగద్గిరిగుట్ట ఫీడరు పరిధిలోని జగద్గిరినగర్, బీరప్పనగర్, అంజయ్యనగర్, మైసమ్మనగర్, సోమయ్యనగర్‌లో లో ఉదయం 11నుంచి 12.30గంటల వరకు సరఫరా ఉండదు. ఐడీఏ, వెంకటేశ్వరనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 3 వరకు దేవమ్మబస్తీ, బీరప్పనగర్, పాపిరెడ్డినగర్, సంజయ్‌పురికాలనీలో విద్యుత్ ఉండదు.
- కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ తెలిపారు. మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డు ఫంక్షన్‌హాల్, ఈడబ్ల్యూఎస్ గృహాలు, ఎంఐజీ 608 నుంచి 935 వరకు, టెంపుల్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మంజీరామాల్ నుంచి జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ గేటు వరకు, రెమెడి వైద్యశాల, వీఆర్‌కే స్కిల్క్స్, బజాజ్ షోరూం, ట్రావెల్స్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.
- వసంతనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ సత్యవాణి తెలిపారు. మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, భగత్‌సింగ్ నగర్ ఫేజ్-1 పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి సాయంత్రం 2.30 గంటల వరకు గోకుల్‌ప్లాట్స్ పరిసర ప్రాంతాల్లో, సాయంత్రం 3.30 నుంచి 5.30 గంటల వరకు గోపాల్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.
- బోయిన్‌పల్లి సీబీడీ డివిజన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని సీబీడీ ఏడీఈ పన్యాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సంచార్‌పూరి కాలనీ, పబ్లిక్ సెంటర్ కాలనీ, ఉమానగర్, రిలయన్స్ విల్లా, మ్యూజియం, గ్రేవీయార్డ్, వాయునగర్, తెలంగాణ గార్డెన్, ఐడీపీఎల్ కాలనీ, ప్రాగాసెక్షన్, గాంధీనగర్, ఆదర్శనగర్ పరిసర ప్రాంతాల్లో, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు కాలనీ సీతారామపురం, కామాశ్రీబజార్, వీఆర్ఎల్ లెజ్రాస్టీక్, బాలానగర్ మెయిన్‌రోడ్డు, రైల్వేట్రాక్, సీఐటీడీ పరిసర ప్రాంతాల్లో, సాయంత్రం 3.30 నుంచి 5 గంటల వరకు రంగారెడ్డి నగర్, చెక్‌ఫోస్ట్, కరెంట్ ఆఫీస్, శ్రీసాయి ఎన్‌క్లెవ్, శారదనగర్, నందమూరినగర్, మెట్రోస్టేషన్, సాయిబాబా టెంపుల్, ఐడీపీఎల్ ఎస్ఎస్, బాలానగర్ శివాలయం, రైల్వేకాలనీ, హనుమాన్ టెంపుల్, సమతానగర్, కెతాన్ స్టీట్ ట్రెడర్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.
- మియాపూర్ : విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో 11 కేవీ ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలో తులసీనగర్ రోడ్ నంబర్ 1, 2, హెచ్‌ఎంటీ హిల్స్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 11-12.30 వరకు , 11 కేవీ జలవాయు విహార్ ఫీడర్ పరిధిలో కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో 1.30-3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు భాగ్యనగర్ ఏఈ తెలిపారు. ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గుర్తించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

జల్సాలకు అలవాటు పడి.. డ్రగ్స్ విక్రయిస్తూ..

పోలీసులకు పట్టుబడిన ఇంజినీరింగ్ విద్యార్థి

దుండిగల్, మే 27: జల్సాలు, చెడుతిరుగుల్లకు అలవాటు పడిన ఓ ఇంజినీరింగ్ విద్యార్థి, అడ్డదారిలో సంపాదించే ఉద్దేశంతో మత్తు పదార్థాలను విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కేరళలోని పట్టణ మిత్త జిల్లా, మల్లపల్లి మంతనం మండలం, కున్నంతనం గ్రామానికి చెందిన జోషప్ బాబు కొడుకు జీబిన్ బీసీ(22) కొచ్చిలోని ఏ టూజెడ్ కళాశాలలో ఆటోమొబైల్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి చెడు తిరుగుల్లు, జల్సాలకు అలవాటు పడిన జీబిన్ బీసీకి తల్లిదండ్రులు పంపించే డబ్బు సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనలో భాగంగా హైదరాబాద్‌లో ఉంటున్న తన మిత్రుడు బిజ్జు అచ్యుతమ్ అలియాస్ మాడ్ బాయ్‌ను సంప్రదించాడు. అతని సూచన మేరకు అతని వద్దే ఎండీఎంఏ డ్రగ్ దొరుకుతుందని తెలుసుకుని గత 25రోజుల కిందట నగరానికి వచ్చాడు. ఆరు రోజుల కిందట బిజ్జు అచ్యుత వద్ద ఫిల్మ్‌నగర్‌లోని లోటస్ పాండ్ వద్ద 6 గ్రాములు ఎండీఎంఏ డ్రగ్ తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు గాజులరామారం ఆదర్శనగర్‌లోని మెట్రో ఫంక్షన్‌హాల్ సమీపంలో సదరు డ్రగ్స్‌ను విక్రయించేందుకు ప్రయత్నిస్త